# గుడ్ బై...టు లవ్!

రచన :
శ్రీ జంగంపల్లి లక్ష్మీరాజమ్.

"చిత్రాణి లాంటి ఆడదాన్ని పెళ్ళి చేసుకోవడం కంటె జీవితాంతం బ్రహ్మగారిగా ఉండటం బెటర్ రా...రాజేశ్!" సంతోష కంఠం తీవ్రంగా వుంది.

మేడ ఆఖరి మెట్లు ఎక్కి గుమ్మం ముందు నిలబడి హుషారుగా తలుపు తట్టబోయిన పవన్ కుమార్ చెయ్యి అప్రయత్నంగానే ఆగి పోయింది.

'చిత్రాణి' గురించి ప్రస్తావన వినిపించటంతో పవన్ కుమార్ కనుబొమలు ముడి పడ్డాయి. మిత్రులు యింకా ఏం చెప్పుకుంటారో అన్న ఉత్సకతతో గుమ్మం దగ్గర నిశ్శబ్ధంగా ఉండి పోయాడు.

గది లోపల్నుంచి సంతోష గొంతు తీవ్రంగా నిరసన ధ్వని చేస్తూ పలుకుతోంది.

'అది చిత్రాణి కాదురా! బైరాగి, కులట. మన పవన్ కుమార్ గాడు...అసలు ఆ పిల్లను చేసుకొన్న ఏ మగవాడు సుఖపడలేడు!'

'నిజమా!?' మంచం మీద కూర్చున్న రాజేశ్ కుతూహలంగా అడిగాడు.

---

మీ సంరక్షణలో జబ్బుపడిన ఈ వ్యవస్థ, రేపటికి తిరుగుబాటు చేస్తుంది! అందాకా ఈ మానం రేపటికై జ్వలించే దావానాలు! అందాకా ఈ రోదన మరో ప్రపంచానికై చేసే ప్రళయ గర్జన, తప్పదిక విప్లవం! తప్పదిక విజయం! నేటి నా 'దివ్యవృష్టికి' నూతన సృష్టి పునాది!

—రాధేయ.

'పేలవంగా' నవ్వాడు సంతోష.

'ఓరేయ్ రాజేశ్! నాకూ అక్కచెల్లెళ్ళు వున్నారు. ఒక పరాయి ఆడపిల్ల గురించి అబద్ధాలు చెప్పాల్సిన అగత్యం నాకేమిటి! మన పవన్ కుమార్ లాగే నేనూ ఒకప్పుడు చిత్రాణి గురించి వున్నతంగా వూహించుకున్నాను, ఆరాధించాను, కలలు గన్నాను. మా కులం కాకపోయినా పెద్దల్ని ఎదిరించి అయినా సరే పెళ్ళి చేసుకుందామని నిర్ణయించుకున్నాను కాని...'

సంతోష గొంతులో జీర! నిట్టూర్పుని అణచుకుంటున్నట్లుగా దిగులు వ్యక్తం చేస్తూ అతని మాటలు ఆగిపొయ్యాయి.

'ఏమైంది సంతోష?' ఆందోళనగా అడిగాడు రాజేశ్.

సంతోష నిట్టూర్చాడు.

'అనటానికి ఏముంది రాజేశ్! స్వేచ్ఛగా ఎగిరే పిట్టని పంజరంలో బంధిస్తే, గిజగిజ మంటుంది. విచ్చల విడితనానికి అలవాటు పడిన చిత్రాణి లాంటి ఆడపిల్లలు కూడా అంతే! చిత్రాణి ప్రేమకేగాని పెళ్ళికి పనికిరాదు...' సంతోష గొంతులో కసి ధ్వనించింది.

'అంటే!!'

'అంటే ఏముందిరా? చిత్రాణికి నేను ఒక్కడ్నే ప్రియుడ్ని కాదు. చాలామందితో అటువంటి వ్యవహారాలున్నాయని తెలిసింది.

'చిత్రాణిని చూశావుగా! సీతాకోక చిలుకలా రోజుకో సింగారం! వాళ్ళది మధ్యతరగతి

కుటుంబం. అసలు హాస్టల్లో వుండి చదువు కొనే స్తోమతు లేదు. అయినా ఆమెగారికి అంత డబ్బు ఎక్కడదంటావ్ ?'

రాజేషు సందేహంగా కనురెప్పలు కదిలించాడు.

'వాళ్ళ తల్లి తండ్రులకి ఆమె ఒక్కరే సంతానం అని విన్నాను........' అన్నాడు రాజేషు.

'ఆఁ...' నిర్లక్ష్యంగా గాల్లోకి చెయ్యి విసిరాడు సంతోషు.

'నేను మానాన్నకి ఒక్కర్నే! మానాన్న పెద్ద భూకామందు. అయితే ఏం? ఒక్క వంద రూపాయలు ఎక్కువ అడిగితే లక్ష ఆరాలు తీస్తాడు. డబ్బు వుందికదా అని ఎవ్వరూ రోడ్డు మీద జల్లుకోరు. 'చిత్రాణి' తాను చేసే తప్పుడు పన్లు కప్పి పుచ్చుకోవటం కోసం అందంగా చెప్పే అబద్ధాలు అవన్ని! చిత్రాణి దుర్ప్రవర్తనను చాలా సార్లు నా కళ్ళారా చూశాను. ఖరీదైన షావుకార్ల కార్లల్లో తిరుగుతుంది. వాళ్ళ బిల్డింగ్స్‌కి వెడుతుంది. అవన్నీ తెల్సిన తరువాతే ఆమెను పెళ్ళి చేసుకోవాలన్న నిర్ణయాన్ని మార్చుకున్నాను. ఆవిధంగా మా మధ్య అభిప్రాయ బేధాలు వచ్చాయ్. మా ఇద్దరి మధ్య క్రమంగా దూరం పెరిగింది...' చెప్పటం ఆపి సంతోషు వూపిరి తీసుకున్నాడు!

చాటుగా వుండి అంతా వింటున్న పవన్ కుమార్‌కి వూపిరి నిల్చినట్లు అయ్యింది. క్రోధంతో పిడికిళ్ళు బిగుసుకున్నాయి.


LPC

ఎల్. పి. సి. మోనోబ్లాకు రెండు స్టేజి డీప్ వెల్

- జెట్ పంపులు -



రెండుస్టేజి పంపులు ఎక్కువుగా అతిప్రెషర్‌లో సాధారణ జెట్ పంపుకన్నా నీళ్ళ నందించును.

ఎంత లోతైన బావినుంచి అయినా సరే మా మోనోబ్లాకు జెట్ పంపు సెట్టులు అతిసులువుగా మీకు నీళ్ళు అందించును.

½ H.P. నుంచి 5 H.P. వరకు దొరకును.

—————:వివరములకు:—————

Grams: "NAIDUBROS" Phone: Office: 24997 Works; 22757

THE EL-P-EM INDUSTRIALS

393, Mettupalayam Road (P.B. No. 1053) COIMBATORE-641002

M/s. Coimbatore Engineering Services, 139, Rastrapathi Road, Secunderabad - 3.

M/s. Sriram Enterprises, 13/85, Jayachamarajendra Road, Bangalore - 2.

'మరి...మరి... ఈ విషయం పవన్ కుమార్ కు తెలియదంటావా?' సందేహంగా అడిగాడు రాజేష్.

'వేదాంత ధోరణిలో పడ్డాడు' సంతోష్.

'ఫూల్! తెలిస్తే పవన్ కుమారే కాదు... అసలు ఏ మగవాడు చేసుకుంటాడురా, అట్లాంటి దాన్ని?...'

'నిజమే సంతోష్!' పవన్ కుమార్ నీకు మంచి ఫ్రెండు. పోనీ నువ్వు చెప్పొచ్చుగా? అన్నాడు రాజేష్.

'ఊహుఁ... చెప్పను. అది చాలా తప్పు. రాజేష్...ఎట్టి పరిస్థితుల్లోనూ నువ్వుకూడా అతనికి ఈ విషయాలు చెప్పవద్దు. మనిద్దరి మధ్యే వుండాలి. వెయ్యి అబద్ధాలు చెప్పి అయినా ఒక పెళ్ళి చెయ్యమన్నారు పెద్దలు! మనం పెళ్ళి చెయ్యకపోయినా చెడగొట్టుట మాత్రం చెయ్యొద్దు! అయినా ఎవరి కర్మకి ఎవరు కర్తలు? పవన్ కుమార్ అదృష్టం ఎలా వుంటే అలా జరుగుతుంది. ఇవన్నీ పాత సంగతులు. ఇప్పుడు ఆమె మారిందేమో? ఎవరికి తెలుసూ?...లేదూ...'

తలుపు చాటుగావున్న పవన్ కుమార్ గారికి కాళ్ళక్రింద భూమి కదిలినట్లు అయ్యింది. అప్రయత్నంగానే అతడి చెయ్యి గుండెల మీదికి వెళ్ళింది. ఒక్క క్షణం వూపిరి నిల్చిపోయినట్లు ప్రాణం గిజగిజ మంది.

లోపల్నుంచి సంతోష్ గొంతు ఏవో నగ్న సత్యాన్ని వినిపిస్తూనే వుంది. కాని పవన్ కుమార్ కి అవేమి వినిపించటం లేదు. కళ్ళ ముందు అంతా చీకటి తెరలు. ఇంకా అక్కడ ఒక్క క్షణం నిలువలేక పోయ్యాడు.

అంతే!

ఒక ఉదుటన రోడ్డుమీదకి వచ్చేశాడు. అతని నుదురంతా చిరు చెమటలతో కమ్ముకున్నాయ్. మనిషి ఆపాద మస్తకం కంపించ సాగాడు.

పొడవుగా వున్న ఆ రోడ్డంతా దాటి జన సందోహాన్ని తప్పించుకొని రూమ్ కి ఎలా వచ్చి పడ్డాడో... అతనికే తెలియదు.

'వంటి మీద స్పృహ లేనట్లు మంచంలో బోర్లాపడి దిండులో తల దాచుకున్నాడు. ఆడ పిల్ల కంటె అన్యాయంగా అతడి కళ్ళు చుక్కలు చుక్కలుగా కన్నీటిని కురిపిస్తున్నాయ్!...'

'......తను ఏం విన్నాడు? తన ప్రేమ... చిత్రాణితో జరుగబోయే తన పెళ్ళి గురించి ఎన్ని కలలు కన్నాడు! నిజంగా చిత్రాణి అలాంటిదా? తనని ఎందుకింత మోసం చేసింది? అమాయకంగా ఆరాధించినందుకు ఈ పూర్ పవన్ కుమారికి యిచ్చే ప్రతిఫలం ఇదేనా? ఆమెకి తను ఏం ద్రోహం చేశాడని? ఇలా ఎంత మందిని మోసగిస్తుంది? సంతోష్ కి దురలవాట్లు వున్న మాట నిజమే. కలిగిన ఇంట పుట్టిన ఏకైక పుత్రుడు కావటం చేత డబ్బు ఎక్కువై వ్యసనాలు అలవడ్డాయి. కాని అతడు వ్యక్తిగతంగా చాలా మంచివాడు. మంచి మనసున్న వాడు. కాగా తనకి ఆత్మీయుడు! అబద్ధాలు ఎందుకు చెబుతాడు. సంతోంష్, రాజేష్ కే కాక తనకే చెప్పివుంటే తాను ఎంతో సంతోషించి వుండేవాడు! ఆ క్షణంలో బాధ అనిపించినా జీవితాంతం కుమిలి పోయే కంటే ఇది ఎంతో నయం! చిత్రాణి నిజంగా అలాంటిదే అయి వుంటుంది. అటువంటి అమ్మాయినా తాను ప్రేమించింది? పెళ్ళి చేసుకోవాలని తాపత్రయ పడింది. చివరికి ఆ ప్రేమ...ఆ నమ్రత...అంతా

నటన అన్న మాట! ఇలా ఎందరితో...ఛీ... ఛీ...' అంటూ తల పట్టుకున్నాడు పవన్ కుమార్.

ఆ మర్నాటి నుంచీ కాలేజీకి సెలవులు. స్టూడెంట్స్ అంతా వూళ్ళకి ప్రయాణం అవుతున్నారు. కాని, పవన్ కుమార్ చిత్రాణి కోసం ఇంకా కొన్ని రోజులు వుండాలి అనుకొన్నాడు. ఒక వారం, పది రోజుల్లో చిత్రాణిని స్థానికంగా వున్న గుళ్ళో పెళ్ళి చేసుకొని భార్యతో సహా తల్లి తండ్రులకి కనిపించాలి అనుకున్నాడు! రెండు రోజులుగా ఆ ఏర్పాట్ల తోనే సతమతం అవుతున్నాడు. కాని...... ఇప్పుడు ఇంక ఆ అవసరం ఏమిటి? పవన్ కుమార్ కి పెద్ద 'గండం' తప్పి పోయినట్లు హృదయం తేలికగా అనిపించింది. ఇంకా అక్కడ...అక్కడ ఒక్క క్షణం వుండడానికి కూడ మనస్సు అంగీకరించ లేదు. పవన్ కుమార్ ఆ రాత్రికే ఊరికి ప్రయాణమయ్యాడు. వెళ్ళే ముందు చిత్రాణి పేరున ఒక వుత్తరం వ్రాసి పోస్టులో వేసి మరీ రైలు ఎక్కాడు.

* * *

నెల రోజుల తరువాత చిత్రాణి దగ్గర్నుంచి పవన్ కుమార్ కి ఒక ఉత్తరం, దాంతో పాటు ఆమె పెళ్ళి శుభలేఖ అందాయ్. పవన్ కుమార్ మొఖంలోకి ఒక్కసారిగా ఆవేశం వెల్లువలా పొంగింది. అప్రయత్నంగానే అతని చేతులు ఉత్తరాన్ని విప్పాయి...

'శ్రీ పవన్ కుమార్ గారికి —

చిత్రాణి వ్రాయునది.

మీరు వ్రాసిన ఉత్తరం అందినది. మన ప్రేమ విఫలమైనందుకు నేను పెద్దగా బాధ పడటం లేదు. మీరు నన్ను ప్రేమించి మోస పోయానని వ్రాశారు. సంతోష్ నా గురించి రాజేష్ తో చాలా అసహ్యంగా చెప్తుంటే విని మీ నిర్ణయం మార్చుకున్నారని వ్రాశారు, సంతోషం.

కాని, పవన్ కుమార్ గారూ...

సంతోష్ చెప్పగానో, మరో వెధవ చెప్పగానో విని అభిప్రాయాల్ని క్షణాల మీద మార్చుకోవటం సమజసం కాదేమో!

ప్రతి మనిషికి ఒక స్థిరమైన వ్యక్తిత్వం వుండాలి. మన మిద్దరం రెండేళ్ళు కలిసి చదువుకున్నాం. మన ఇద్దరి మధ్య మంచి స్నేహాన్ని మించిన సన్నిహితత్వం ఏర్పడింది. ఈ రెండేళ్ళలో మీరు నా గురించి తెలుసుకున్నది ఏమిటి? నన్ను అర్థం చేసుకన్నది ఏమిటి? ఎవరో, ఏదో చెప్తే ఏలాగ నా గురించి మీరు నమ్మారు? మీ కంటూ నా మీద అసలు ఓ అభిప్రాయం ఏర్పడలేదా? నేనంటే ఏమిటో తెలియ లేదా? అయితే...మీది ప్రేమకాదు!

మనకి ఏ విధంగానూ పరిచయం లేని, తెలియని వ్యక్తి గురించి ఎవరైనా, ఏదైనా చెప్తె నమ్మటంలో అర్థం వుంది. కాని, పూర్తిగా తెల్సిన వ్యక్తి గురించి నమ్మటం ఎంత అవివేకమో కాస్త ఆలోచించండి. ఈ రెండేళ్ళలో మీ సమక్షంలో నా ప్రవర్తన గురించి పునరాలోచన చెయ్యండి. సంతోష్ చెప్తే నమ్మటం కాదు. మీ కంటూ నా మీద ఏ విధమైన సదభిప్రాయం కలగకుండానే నన్ను అంధుడిగా ప్రేమించి పెళ్ళి చేసుకుందుకు సిద్ధపడ్డారు. అనుకుంటే, నా మనసులో మీగురించి ఎంత నిరసన భావం ఏర్పడిందో మాటల్లో చెప్పలేను.

ఇటువంటి వ్యక్తిత్వం గల మిమ్మల్ని పెళ్ళి చేసుకొన్న ఏ ఆడదీ, బహుశా జీవితంలో సుఖ పడ లేదు. మీ లాంటి అంధ ప్రేమికున్ని పెళ్ళి చేసుకొని జీవితాంతం అవమానాల పాలు అయ్యేకంటే మనలాంటి ప్రేమికులు విడి పోవ డమే శ్రేయస్కరం.

ఇక సంతోష్ నా గురించి అలా ఎందుకు చెప్పాల్సి వచ్చిందని మీరు అంటారేమో! ఒకప్పుడు...అంటే మీరు మన కాలేజీకి రాక పూర్వం సంతోష్ నాకోసం చాలా సార్లు ప్రయ త్నించాడు. సంతోష్ వ్యసన పరుడు. 'డబ్బు' వుందన్న 'అహం' కలవాడు. అతడంటే నాకు ముందునుంచీ ద్వేషం! కనిపించిన ప్రతి ఆడ పిల్లకి ప్రేమ లేఖలు రాసే మనస్తత్వం అతనిది. నేనే కాదు...నీతి, నిజాయితీ వున్న ఏ ఆడపిల్ల అటువంటి వ్యక్తిని కోరుకోదు. నేను అతని ప్రేమను తిరస్కరించడమే కాదు...ఒకరోజు చెప్పుతో బాగా సత్కారం చేశాను అప్ప ట్నుంచి అతడికి నామీద ద్వేషం, పగ. నన్ను జీవితాంతం ఏడ్పేలా చేస్తానని ఆనాడు సవాల్ చేశాడు. నేను పట్టించుకోలేదు. కాని క్రమంగా అతడు నాజోలికి రావడం మానివేశాడు. నేను ప్రక్కనుంచి పోతున్నా పట్టనట్లు తల త్రిప్పు కొని వెళ్ళిపోయేవాడు.

'ఇప్పటికయినా బుద్ధి తెచ్చుకొన్నాడు, అతనిలో మానవత్వం మేలుకొని వుంటుంది... ఎంతైనా చదువు కొంటున్నాడు కదా! ఆపాటి సంస్కారం అలవడి వుంటుంది' అని సంతోషిం చాను. కాని, కాలనాగు పొంచి వుండి కాటు వేస్తుందని అనుకోలేదు. కోరలు పీకిన పాము 'బుస' కొడుతోందన్న విషయం గ్రహించక పోవటం నాదే పొరపాటు.

పోనీలెండి. జరిగిపోయిన దాని గురించి నాకు బాధ లేదు. నా గురించి సంతోష్ చెడుగా చెప్పాడని, ప్రచారం చేస్తున్నాడని కాదు. కాని, 'మీరు నమ్మారు' అన్నదే నా బాధ! ఒకోసారి మన కళ్ళు, మన చెవులే మనల్ని మోసం చేస్తాయి. ఓర్పుతో నిజం నిలకడ మీద తెల్సుకోవాలి!...

మిస్టర్ పవన్ కుమార్ గారూ! కాస్త ముందు, వెనుక నిదానంగా ఆలోచించటం నేర్చుకోండి. ఎవరో చెప్తే నమ్మటం కాక మీకుగా ఒక అభిప్రాయం ఏర్పరచుకోండి. అంధుడు ఎలాగా అంధుడే. కాని, కళ్ళుండీ అంధుడిగా ప్రవర్తించటం అవివేకం.

నేను నష్టపోకుండా మీ నుండి ఇలా బయట పడ్డందుకు నా అదృష్టమనుకొంటాను. కాని, ఒక్క విషయం మాత్రం గుర్తించుకోండి - మీ లాంటి యువకులున్నంతవరకూ ఈ లోకం బాగు పడదు. క్రొత్త జగతిని కోరే సరిక్రొత్త యువ తరం మీలాంటి సంకుచిత భావాలున్న వాళ్ళను క్షమించదు.

'గుడ్ బై......టు లవ్!'

ఇట్లు,
చిత్రాణి,

చేతుల్లో వుత్తరాన్ని పట్టుకొని స్థాణువల్లా వుండిపోయాడు పాపం పవన్ కుమార్...

చిత్రాణి, పవన్ కుమార్ ల పెళ్ళి చెడి పోయ్యాక, తన ప్రతాపానికి పొంగిపోతూ చాలారోజులు సంతోష్ మీసం మెలివేస్తూ ఠీవిగా రోడ్ల వెంట తిరిగిన విషయం పాపం పవన్ కుమార్ కి నేటివరకు తెలియదు!

★